# ఓటుతోనే ప్రజాస్వామ్యానికి ఊపిరి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహణ





మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ వై.నాగరాజు, పక్కన ఆయా శాఖల హెచ్‌వోడీలు నాగేష్‌కుమార్, బి.చరిస్మా, నాగమల్లికార్జున, జి.బాలకృష్ణ.. సదస్సుకు హాజరైన విద్యార్థులు

**వైవీయూ (కడప), ఒంటిమిట్ట, న్యూస్‌టుడే :** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కళాశాల ఆవరణంలో 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్, శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్' సంయుక్త ఆధ్వర్యంలో ఓటు నమోదు, చైతన్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మంచి నాయకులను ఎన్నుకోవాలంటే యువత కచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటరుగా నమోదు చేసుకోని వారంతా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రిన్సిపల్ వై.నాగరాజు మాట్లాడుతూ.. అర్హత కలిగిన విద్యార్థులంతా ఓటు హక్కు పొందడంతో పాటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా, స్వతంత్రంగా ఆలోచించి భవిష్యత్తుకు మేలు చేసేవారినే ఎన్నుకోవాలని సూచించారు. చదువుకున్న వారు ఓటు హక్కు వినియోగించుకోకపోవడం బాధాకరమన్నారు. అనంతరం హెచ్‌వోడీలు నాగేష్‌కుమార్, బి.చరిస్మా, నాగమల్లికార్జున ఓటు ప్రాధాన్యత, వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివ అశోక్, ప్రసాద్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వదులుకోం - కె.శివ నారాయణ



ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ఎవరైతే మంచి చేస్తారనే నమ్మకం కలుగుతుందో వారికే ఓటేయాలి. అంతర్జాలంలో ఓటరుగా నమోదు చేసుకున్నా. ఓటు వేసే అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోం. ఓటు విషయంలో బాధ్యతతో నడుచుకుంటాం.

## ప్రాధాన్యం తెలుసుకున్నా - జె.అశోక్ కుమార్



కళాశాలలో నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో ఎన్నో విషయాలు తెలుసుకున్నా. ఓటు ప్రాధాన్యాన్ని చక్కగా వివరించారు. ఈ నేపథ్యంలో తప్పనిసరిగా ఓటు వేయాలన్న బాధ్యత పెరిగింది. ఓటును దుర్వినియోగం చేసుకోకుండా మంచి నాయకుడిని ఎన్నుకుంటాం.

## నిర్లక్ష్యం చేయను - ఎస్.శివధరణి



రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది. ఉద్యోగాల కోసం యువత పక్క రాష్ట్రాలకు వలసబాట పడుతున్నారు. ఉపాధి అవకాశాలు కల్పించే ప్రభుత్వానికే తొలి ప్రాధాన్యమిస్తాం. ఓటు విషయంలో నిర్లక్ష్యం చేయం. అభివృద్ధికి కృషి చేసే ప్రభుత్వానికి ఓటు వేసి సద్వినియోగం చేసుకుంటాం.


ఈనాడు
అవగాహన సదస్సు
GPS Map Camera
near Hyundai showroom, Andhra Pradesh, India's
Srinivasa institute of technology and science
Lat 14.485063°
Long 78.847268°
13/02/24 12:30 PM GMT +05:30
Google


అవగాహన సదస్సు
SITS
GPS Map Camera
near Hyundai showroom, Andhra Pradesh, India's
Srinivasa institute of technology and science
Lat 14.485063°
Long 78.847268°
13/02/24 12:07 PM GMT +05:30
Google



ఆధ్వర్యంలో
ఓటు నమోదు, చైతన్యంపై
SITS